అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -76 శనివారం 24 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




రక్షణ పరిశోధన , అభివృద్ధి సంస్థలను ఎపిలో ఏర్పాటు చేయండి

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

## రాష్ట్రాభివృద్ధికోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా

### జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**ఎన్నికలప్పడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా**

**కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి**

**నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం**

**వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే**



సంగారెడ్డి,**మే23( జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.మిగతాది 2లో...

## సమష్టిగా పనిచేస్తాం




**: తెలుగు రాష్ట్రాల సివిల్ సప్లై మంత్రుల సమావేశంలో మంత్రి నాదెండ్ల**

**హైదరాబాదులో ఏపీ, తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం**

**హాజరైన నాదెండ్ల మనోహర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చ**

హైదరాబాద్ **మే23( జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం ఇవాళ హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరిగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం కు కేటాయించబడింది. ప్రస్తుతం ఈ భవనంలోని 2వ, 3వ, 4వ, 5వ అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ అద్దెకు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా,మిగతాది 2లో...

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

**పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం**

**కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా**

**తప్పు చేయకుంటే విచారణ కురావాలి**

**బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**




## ఇడి ఛార్జిషీట్‌పై కాంగ్రెస్ జవాబు చెప్పాలి

**ఛార్జిషీట్ సాక్షిగా అవినీతిబట్టబయలైంది**

**కేంద్ర దర్యాప్తు సంస్థే చట్టపరమైన ఆధారాలతోఆరోపిస్తోంది**

**కాంగ్రెస్ పెద్దలకువందల కోట్లు అప్పజెప్పారు**

**బిఆర్ఎస్ అగ్రనేత కెటిఆర్**



హైదరాబాద్ **మే23( జర్నలిస్ట్ వార్త):**
నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ఇడి చార్జిషీట్‌లో నమోదవడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు తీవ్రంగా స్పందించారు. ఎన్ని నాటకా లు ఆడినా రేవంత్ రెడ్డి అవినీతి ఇడి చార్జిషీట్ సాక్షిగా బట్టబయలు అయిందన్నారు. నాలుగు కోట్ల ప్రజల ముందు రేవంత్ రెడ్డి అవినీతి బాగోతం బయటకు వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ప్రజలను వంచిందని, ప్ర జల నమ్మకాన్ని కోల్పోయిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పేరు ఇది చార్జిషీట్లో రావడం తెలంగాణ రాష్ట్రానికి అవమానకరమని, ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటం ఆడిన ముఖ్యమంత్రి పాపం పండిందని, ఎన్ని అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడిన చివరికి ధర్మమే గెలుస్తుందనీ కెటిఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.మిగతాది 2లో...

## హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

**: అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం, కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఏర్పాటు**




## కెసిఆర్ దేవుడు

### ఆయన చుట్టూ దయ్యాలు

**ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా**

**-ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**




## రాష్ట్రంలో కొవిడ్ కేసు

**ఆందోళనకు గురికావద్దు : వైద్యుల సూచన**



హైదరాబాద్ :**మే23( జర్నలిస్ట్ వార్త):**
ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ మహమ్మారి వళ్లీ వచ్చింది. కూకట్‌పల్లిలో ఓ డాక్టర్‌కు కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు తెలిసింది. అలాగే ఎపిలోని విశాఖ జిల్లాలో కొవిడ్ -19 కేసు నమోదైన విషయం తెలిసిందే. మద్దిలపాలెంకు చెందిన మహిళకు కొవిడ్ 19 పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో 30 పడకలతో కొవిడ్ వార్డును ఏర్పాటు చేశారు. ఒపి భవనం రెండో అంతస్తులో వార్డు ఏర్పాటు చేసినట్లు గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి తెలిపారు..మిగతాది 2లో...






## నేడు నీతి ఆయోగ్ భేటీ

హైదరాబాద్: **మే23( జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. నేడు ఢిల్లీలో జరిగే నీతిఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. 2018 తర్వాత తొలిసారిగా జరిగే నీతిఆయోగ్ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం రేవంత్ హాజరవుతున్నారు. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో శనివారం నీతిఆయోగ్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి అల్పాహారం చేయనున్నారు. అల్పాహారం అనంతరం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధాని గ్రూప్ ఫొటో కార్యక్రమంలో పాల్గొననున్నారు..మిగతాది 2లో...

# రాష్ట్రాభివృద్ధికోసం కేంద్రంతో కలిసి పనిచేస్తా





(మొదటి పేజీ తరువాయి)

అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు-కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఃః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# ఇడి ఛార్జిషీట్‌పై కాంగ్రెస్ జవాబు చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒకప్పుడు రూ.50 లక్షల నగదు బ్యాగ్‌తో ఎంఎల్‌ఎలను కొనుగోలు చేయబోయిన వ్యక్తే ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అని, అప్పటి 'బ్యాగ్‌మ్యాన్' రేవంత్ ఇప్పుడు కూడా అదే అవినీతి తీరు కొనసాగిస్తున్నారని కెటిఆర్ ఆరోపించారు. ఇడి చార్జిషీట్ ప్రకారం, పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో యంగ్ ఇండియా సంస్థకు విరాళాల కోసం వ్యాపారవేత్తలకు పదవుల ప్రలోభాలు చూపారని, పార్టీ నేతలకు లంచాలు ఇచ్చారని పేర్కొందని తెలిపారు. ఇవి తాము చెప్పేది కాదు అని, కేంద్ర దర్యాప్తు సంస్థే చట్టపరమైన ఆధారాలతో ఆరోపిస్తోందని స్పష్టం చేశారు. అప్పటి కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రేవంత్ పిసిసి పదవి కొనేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేశారని అన్నారని గుర్తు చేశారు. అప్పట్లో కాంగ్రెస్ స్పందించలేదని, ఇప్పుడు ఇడి నేరుగా చార్జిషీట్ దాఖలు చేయడంతో మీ బాధ్యత ఏంటి..? అంటూ కెటిఆర్ రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ఈ మొత్తం అవినీతి వ్యవహారంపైన రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇడి చార్జిషీట్‌లో తన పేరు రావడంతో రేవంత్ రెడ్డి ప్రజల దృష్టి మరల్చేందుకు మరొక్కసారి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ప్రారంభించారని విమర్శించారు. ఏడాదిన్నరలో సిఎం అవినీతి వేల కోట్లకు చేరింది వందల కోట్లు నుంచి వేల కోట్ల దాకా వ్యాపించిన అవినీతి రేవంత్ సామ్రాజ్యం ద్వారా ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పెద్దల చేతిలో పదవి కోసం వందల కోట్లు ఖర్చు పెట్టాడని కెటిఆర్ ఆరోపించారు. సిఎంగా ఉన్న గత ఏడాదిన్నరలో ఆయన అవినీతి వేల కోట్లకు చేరిందని అన్నారు. ఇడి చార్జిషీట్‌లో పేర్కొన్నవే కాక, తాము లేవనెత్తిన కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు కూడా వెలుగులోకి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తాము లేవనెత్తిన సివిల్ సప్లై స్కాం, అమృత్ స్కాం, ఆర్‌ఆర్ టాక్స్ వంటి ఆరోపణల పైన కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా..? లేదా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిందని అన్నారు. ఎప్పటిలాగానే రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు బిజెపి పెద్దల కాళ్లపై పడగానే కేంద్రం చూసి చూడనట్టు వదిలేస్తుందా..? అన్న విషయం త్వరలోనే తెలుస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి వ్యవహారం పైన విచారణ చేస్తుందా..? లేదా%ౌ%వాళ్లను కాపాడుతున్నదా..? అన్నది చేయాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ప్రజా పాలన కాస్త పర్సెంటేజీల పాలనగా మారిందని మంత్రి కొండా సురేఖ స్వయంగా అన్నారని, ఆమె కమిషన్ లేనిదే ఒక్క ఫైలు కూడా కదలడం లేదన్న వాస్తవాన్ని చెప్పారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అనిరుద్ రెడ్డి 30 శాతం ఇవ్వకుంటే ప్రభుత్వంలో పనులు జరగడం లేదని చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి గత ప్రభుత్వం పైన కాళేశ్వరం ప్రాజెక్టు పైన అవినీతి ఆరోపణలు చేస్తుంటే ఆయనకు పిల్లనిచ్చిన మామ పద్మా రెడ్డి స్వయంగా కాళేశ్వరంలో అవినీతి లేదని చెప్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, తమ అవినీతి, కమిషన్ల గురించి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రోజుకు ఒక నాటకం చేస్తున్నారని కెటిఆర్ విమర్శించారు.

# కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు

## ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా -ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, **మే23( జర్నలిస్ట్ వార్త):**
బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు.



కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు-తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

# తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

## బిఆర్‌ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, **మే23( జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు-వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# సమష్టిగా పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య ఇవాళ MOUపై సంతకాలు జరిగాయి.
ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతాంగాన్ని కాపాడుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్లో దీపం-2 పథకం కింద ఒక కోటి పది లక్షల లబ్ధిదారులకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర సివిల్ సప్లై అనుసంధానంతో ఈ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని వెల్లడించారు. ఎగుమతుల ప్రోత్సాహంతో రైతులకు నష్టం లేకుండా చూస్తామని పేర్కొన్నారు.
సమావేశంలో చర్చించిన విషయాలు ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడతాయని భావిస్తున్నాం... ఈ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లి మార్పు తీసుకొస్తాం అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారంతో పౌర సరఫరాల వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# హైదరాబాద్‌కు డబుల్ ధమాకా

**హైదరాబాద్‌లో రూ. 200 కోట్లతో గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్**

**కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు**

**రైల్వే రక్షణ 'కవచ్' ప్రాజెక్ట్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా నగరంలోనే!**

హైదరాబాద్ **మే23( జర్నలిస్ట్ వార్త):**
నగరానికి కేంద్ర ప్రభుత్వం రెండు కీలక ప్రాజెక్టులను కేటాయించింది. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ మిల్లెట్స్' (అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం) తో పాటు, రైల్వే రంగానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'కవచ్ ప్రాజెక్ట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కూడా ఇక్కడ ఏర్పాటు కానున్నాయని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.
హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయాలను తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పుతారని ఆయన వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిరుధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు ముమ్మరంగా సాగుతాయని, వాటి ఉత్పత్తిని పెంచడంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.దేశీయంగా అభివృద్ధి చేసిన రైల్వే రక్షణ వ్యవస్థ అయిన 'కవచ్' ప్రాజెక్టుకు సంబంధించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా హైదరాబాద్‌లోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాల ద్వారా హైదరాబాద్ నగరం వ్యవసాయ పరిశోధనలతో పాటు, రైల్వే భద్రతా సాంకేతిక పరిజ్ఞానంలోనూ ఒక ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు నగరానికి మరింత గుర్తింపును తీసుకురావడంతో పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంపొందిస్తాయని భావిస్తున్నారు.

# నేడు నీతి ఆయోగ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ ఎజెండాగా ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం సాధించదల్చుకున్న లక్ష్యాలు, పాలసీలు, సుపరిపాలన విధానాలు, రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహాయ సహకారాలపై రాష్ట్రం తరఫున ప్రత్యేక నివేదిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పించ నున్నారు. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ రైజింగ్‌తో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా ఐటీ, ఫార్మా, అర్బనైజేషన్‌లో ముందున్న తెలంగాణ ఆయా రంగాల్లో మరింత ముందుకు పోయేందుకు ప్రజాప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు.

యూనివర్సిటీల ఏర్పాటుపై ప్రసంగించనున్న సిఎం

ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటిఆర్‌లుగా మారుస్తూ మౌలిక వసతులు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో యూనివర్సిటీల ఏర్పాటుపై సిఎం ప్రసంగించ నున్నారు. సాగు రంగం అభివృద్ధికి చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సంక్షేమంలో భాగంగా అందిస్తున్న సన్న బియ్యం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500లకే సిలిండర్ సరఫరాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు. సామాజిక సాధికారితలో భాగంగా ఎస్సీ కులాల ఉప వర్గీకరణ, కుల గణన, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో తీర్మానించిన విషయాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రస్తావించనున్నారు.

# రాష్ట్రంలో కొవిడ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

కొవిడ్ కేసులు వ్యాప్తి నేపథ్యంలో ఎవరూ అనవసర ఆందోళనకు గురికావద్దని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కొవిడ్ కేసులన్నీ దాదాపుగా తేలికపాటివేనని తెలిపారు. కొవిడ్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకుని వైద్యుల సలహాలు, సూచనలు అనుసరించి మందులు వాడాలని తెలిపారు. కొవిడ్ కేసుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారు అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య - బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**- కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు**







**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ చేశారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్తున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందని అన్నారు. రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటు చేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# ఉపాధ్యాయ శిక్షణ పరిశీలన



**పర్వతగిరి/మే23( జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని శుక్రవారం జిల్లా మానిటరింగ్ అధికారి టీ. సుజన్ తేజ సందర్శించి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకొని బోధన నైపుణ్యాన్ని పెంచుకోవాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా కిషోర్, నాగేశ్వరరావు, వీరేందర్, శ్రీధర్, ప్రసాద్, రాజు , సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పర్వతగిరి మండలంలోని దాదాపు 90 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ కో ఆప్షన్ మెంబర్ మృతి

**-మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి**



**పర్వతగిరి/మే23(జర్నలిస్ట్ వార్త):**పర్వతగిరి మండలం లోని అన్నారం గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ నూరోద్దిన్ (70) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈద్గా కబురాస్తాన్ వరకు వెళ్ళి నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ షబ్బీర్ ను పరామర్శించారు . ఈ కార్యక్రమం లో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మోటపోతుల మనోజ్ గౌడ్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మహమ్మద్. గౌస్ పాషా, ఇస్మాయిల్, షబ్బీర్, కాజా పాషా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహశీల్దార్, ఎంపీడీఓలు, ఎంఈఓలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓలు సమావేశాన్ని నిర్వహించుకోవాలి, మండల ప్రత్యేకాధికారిని భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో బడిబాటపై అవగాహన కార్యక్రమాలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుండి వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగుపరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ, తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీఓల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్/మే 23(జర్నలిస్ట్ వార్త):**

గ్రామపాలన అధికారులు(జిపిఓ) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్వోడీ అటెస్టు చేయించాలన్నారు. ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని చెప్పారు. డిఆర్ఓ పరీక్షను పర్యవేక్షించమన్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మున్సిపల్ శాఖలకు పారిశుధ్యం పనుల కేటాయింపులు చేశారు.

ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎంహెచ్ఓ సాంబశివరావు, ఎన్పిడిసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , తహశీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా

## ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలి

### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్/మే 23(జర్నలిస్ట్ వార్త):** ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి, జేడి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి పాల్గొన్నారు. జిల్లాలో సాగు చేసే పండ్ల తోటలు, కూరగాయల సాగు విస్తీర్ణంపై సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్ల తోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖ అందిస్తుందని, ఇట్టి రాయితీలను ఉత్సాహవంతులైన రైతులకు అందించి, హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాల నుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించవచ్చునని, మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పంట వైవిధ్యీకరణ పంటలు రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగంపై వివరిస్తూనీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ స్ప్రింక్లర్లు, పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తె ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటుచేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ జ్యోతి, తరుణ్, అరుణ, తిరుపతి, రైతులు దేవేందర్, కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఈపాస్ మెషిన్ల ద్వారానే ఎరువుల విక్రయాలు చేపట్టాలి

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





**వరంగల్/మే 23(జర్నలిస్ట్ వార్త):** ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త ఎల్ 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు, రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేశారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని అభిప్రాయ పడ్డారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని పేర్కొన్నారు. ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే. దామోదర్ రెడ్డి, జి. నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్, టెక్నికల్ ఏఓ కృష్ణారెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి, కోరమండల్ కంపెనీ సిబ్బంది, వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

### - ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**సత్తుపల్లి/మే23(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణం లో భాగంగా పెనుబల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 599 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఈరోజు ఇందిరమ్మ ఇల్లుగృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రజలందరూ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో,ఎంపీడీఓ, ఎం ఆర్ఓ,హౌసింగ్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు. పెనుబల్లి మండలంలో మొత్తం 599 ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, పెనుబల్లి మండలం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామీగా ఉందని తెలియజేసిన ప్రభుత్వ అధికారులు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథం,పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కిసరి శ్రీనివాస్ రెడ్డి,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, ఎస్ ఐ,పెనుబల్లి మండలం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక ట్రేడర్స్ విత్తనముల షాపు ను ప్రారంభించిన సండ్ర వెంకటవీరయ్య





**తల్లాడ/మే23(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కేంద్రంలో కేశవాపురం మాజీ సర్పంచ్ అశోక్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక ట్రేడర్స్ షాపును శుక్రవారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంచారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ సరియైన ధరలకు నాణ్యమైన విత్తనములను, ఎరువులు పురుగుమందులను ప్రజలకు సరఫరా చేయాలని మీ యొక్క వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి వెంకట్ లాల్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, జి.వి.ఆర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యూటీ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి





**కూసుమంచి /మే23(జర్నలిస్ట్ వార్త):** పాలేరు సాగర్ కాలువ వద్ద జరుగుతున్న యూటీ పనులను తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖల పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. మంత్రి గత సెప్టెంబర్ 1న వచ్చిన అకాల వరదలకు పాలేరు లో సాగర్ కాలువకు గండ్లు పడటంతో యూటీ పూర్తిగా కూలిపోయింది. కాగా మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు అధికారులు పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆకస్మాత్తుగా పనుల పరిశీలనకు వచ్చారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పూర్తి వర్షాకాలం వచ్చేసరికి మొత్తం పనులు పూర్తి చేయాలని వచ్చే 15 నుండి 20 రోజుల్లో 24 గంటలు రెండు షిఫ్ట్ పని జరిగేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.అనంతరం పాలేరులో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

## నేరాలను అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు

### - మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్






**మామునూరు/మే 23(జర్నలిస్ట్ వార్త):** మామునూరు నూతన ఏసిపిగా ఎన్. వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామునూరు ప్రాంతంలో శాంతి భద్రతలు నెలకొల్పడం, ప్రజల సమస్యలపై వేగంగా స్పందించడం, యువతలో చట్టపరమైన అవగాహన పెంచడం తన ప్రధాన కర్తవ్యమని తెలిపారు. నేరాలను అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సమాజాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పోలీస్ శాఖతో సమన్వయంలో ప్రజలు సహకరించాలని కోరారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానికులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి/మే23(జర్నలిస్ట్ వార్త): మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెడుపాక సోమనర్సయ్య అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి పార్థివా దేహానికి మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాల్లపల్లి సంతోష్ గౌడ్,బద్దం వేణుగోపాల్ రెడ్డి, చెడుపాక కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం నేరం మోపడంతో వ్యక్తి ఆత్మహత్య

పర్వతగిరి/మే23(జర్నలిస్ట్ వార్త): తనపై అకారణంగా దొంగతనం నేరం మోపడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్దతండ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన భూక్య యాకూబ్(45) పెద్ద తండాలోని తన ఇంటిలో ఉండగా తన ఇంటి పక్క వారైనా లూనావత్ మోతిలాల్ ఐస్ క్రీమ్ బండిలోని డబ్బులు దొంగతనం చేసినాడని మోతిలాల్ అతని భార్య, కొడుకులు సురేందర్ మరియు సురేష్లు గొడవపడినారు. ఇట్టి విషయాన్ని మృతుడు యాకూబ్ కొడుకు కు ఫోన్ చేసి చెప్పినాడు. దీనితో తీవ్ర అవమానానికి గురై తన ఇంటిలోని రేకుల షెడ్డులోని ఇనుప పైపుకు లుంగీ తో ఉరివేసుకొని చనిపోయినాడు. ఇట్టి విషయంపై ఆయన కుమారుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

**- పాల్గొన్న మంత్రి పొన్నం, ఎమ్మెల్యే నాయిని**





**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి, ఎలకతుర్తి మండల కేంద్రాల్లో మండల స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మక్సుద్ అలీ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని అన్నారు. కష్టకాలంలో ఉన్న వారికి, పార్టీకోసం అధిక సమయం కేటాయించే వారికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అన్నారు. అన్ని సామాజిక వర్గాలలోను సమానత్వం చేస్తూ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణంలో గతంలో ఎక్కువ కాలం చేసిన వారు కొత్తవారికి స్వచ్ఛందంగా అవకాశాలు కల్పించాలని అన్నారు. పదవిలో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపని వారిని గుర్తించి నూతన ఉత్సాహవంతులని నియమించాలని సూచించారు. బ్లాక్ కాంగ్రెస్,మండల పార్టీ, గ్రామ శాఖ అధ్యక్ష కమిటీలను త్వరగతిన ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటులో కార్యకర్తల భాగస్వామ్యం కీలకమని, పార్టీ కోసం అకుంఠితంగా పనిచేసిన వారికి నేడు నటరాజన్ నాయకత్వంలో పార్టీ పదవులు దక్కుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలోపేతం కావడానికి, రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే సత్తా చాటాలని నూతన ఒరవడితో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశాల్లో ఇరు మండలాల మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
# 'ఛలో హైదరాబాద్' ని విజయవంతం చేయ్యాలి

**-ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి గరుగు రాజు**



**పర్వతగిరి/మే23( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులు తమ సమస్యల సాధన కోసం హైదరాబాదులో 25న జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అధిక సంఖ్యలో తరలిరావాలని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి గరుగు రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేస్తామని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 లోపు అమలుచేయాలని రాజు కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యల సాధన కోసం అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్లతో కూడిన ఉ ద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేకమైన కమిటీ వేయాలని, ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలిని, జార?ండ్ రాష్ట్ర తరహాలో ప్రతి ఉద్యమకారునికి నెలకు 25వేల రూపాయల సౌకర్యం కల్పించాలని,తెలంగాణ ఉ ద్యమకారులకు ఉచిత రైల్వే బస్సు సౌకర్యం కల్పించాలని ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ను తెలంగాణ రాష్ట్ర సాధకులుగా గుర్తించాలని ఈనెల 25వ తేదీన ఆదివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో ఉ ద్యమకారులు, కళాకారులు, కవులు మేధావులు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల మీడియా ఇన్చార్జ్ ముదరకోల నాగరాజు, వడ్లకొండ రమేష్, తిరుమల్ రావు, హరికృష్ణ, బైరి అశోక్, బొట్ల మధు, బరిగెల విజయ, బూర శ్యామ్ గౌడ్ బుద్ధె నాగరాజు, గఫార్, కత్తుల శ్రీనివాస్,హర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్
# పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 25వ తేదీన జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శు క్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన జరిగే యూపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. రెండు పరీక్షలు నిర్వహణ దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 25వ ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ను 4141 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. యూపీఎస్సీ పేర్కొన్న నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అదేవిధంగా ఈనెల 25వ తేదీన గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష ఉంటుందన్నారు. 132 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణ కు హనుమకొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, యూపీఎస్సీ అధికారి కేశ్ రామ్ మీనా, ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పవిత్ర సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నర్సంపేట/మే23(జర్నలిస్ట్ వార్త):** దక్షిణ భారతదేశ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో శుక్రవారంఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించారు.నదీ తీరాన దీపారాధన,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి కి పూజలు నిర్వహించారు.దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## వధూవరులకు ఝూన్సీ రెడ్డి ఆశీర్వాదం



**రాయపర్తి/మే23(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని దుబ్బ తండాకు చెందిన రమేష్ శిరీష, గుబ్బ డీ తండాకు చెందిన ఈషా సతీష్,మండల కేంద్రానికి చెందిన రాజు యాదవ్ ఉమారాణి ల వివాహ వేడుకలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీరాజేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాతోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,రైతు బంధు మాజీ మండల అద్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా సమ్మయ్య,నంగునూరి అశోక్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ నయీమ్,ఎనగందుల మురళీ,గారే బిక్షపతి,పాల్వంచ కోటేశ్వర్, ఐత సాంబయ్య,థౌడీషెట్టి రామా రావు,భూక్యా విజయ్,రామా నాయక్, ఎస్ కె రేఫీక్,సూదుల నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/మే23(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కోలా కుమారస్వామి కూతురు శ్రీ దివ్య రాజు గౌడ్ వివాహ వేడుకలో శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,కోలా సంపత్, బాధ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుంది అని
## అధికార పార్టీ ఎమ్మెల్యేను నిలదీసిన ప్రజలు



**అన్నపురెడ్డిపల్లి/మే 23(జర్నలిస్ట్ వార్త):** ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుందని, మిల్లర్లు తమను దోచుకుంటున్నారని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను శుక్రవారం నిలదీసిన రైతులు నిలదీశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపరెడ్డిపల్లి మండలం గుంపెన గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో మిల్లర్లు ఒక్క క్వింటాల్ ధాన్యానికి 140 రూపాయలు లంచం డిమాండ్ చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటే మిల్లర్లు లంచాల పేరు మీద పీక్కతింటున్నారని, ప్రభుత్వం కౌలు రైతులకు ఇస్తానని చెప్పిన రూ.12,000 ఎప్పుడిస్తారని ఎమ్మెల్యేను ప్రశ్నిచ్చారు. ఎంతో కష్టపడి అప్పు చేసి పెట్టుబడి పెట్టీ సాగు చేస్తే, ప్రభుత్వం కనీసం పట్టించుకోవట్లేదని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు తమ బాధలను వెళ్ళబుచ్చుకొన్నారు.



# తాటిచెట్ల తొలగింపుపై చర్యలు తప్పవు

### - వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారి సీఐ స్వరూప



**వర్ధన్నపేట/మే 23(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో తాటిచెట్ల తొలగించారు. ఈ ఘటనపై గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎక్సైజ్ ప్రొబేషనరీ సిఐ స్వరూప తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా తొలగిస్తారని, చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట గౌడ సంఘం పెద్దమనుషులు గీత కార్మికులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, సంబంధిత రైతులకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహాశీల్దార్ కార్యాలయంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, స్థానిక తహాశీల్దార్ రవీందర్ రెడ్డి, సిబ్బందితో భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పైలట్ మండలమైన నడికూడ మండలంలోని వివిధ గ్రామాలలో స్వీకరించిన



భూభారతి దరఖాస్తుల విచారణ గురించిన వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులలో వచ్చిన అన్ని అప్లికేషన్లకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలన్నారు. విచారణ అనంతరం తగు ఉత్తర్వులు జారీ చేసి వాటి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అప్లికేషన్ల విచారణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అదనపు సిబ్బందిని కేటాయించాలన్నారు. సమీక్ష సమావేశం అనంతరం ఇదే మండలంలోని రాయపర్తి గ్రామంలో భూభారతి దరఖాస్తుల పరిశీలనకు ఏర్పాటు చేసిన విచారణ బృందం చేపడుతున్న విచారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన రైతు రాజేశ్వరరావుతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణలో సందేహాలేమి లేవు

**రాయపర్తి/మే 23(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణను ఉన్నత స్థాయి అధికారుల అనుమతితో నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. శిక్షణ తరగతులు అనేవి ఉపాధ్యాయుల సౌలభ్యం కోసమేనని చెప్పారు. వేసవి తీవ్రత దృష్ట్యా రాయపర్తి మండల ఉపాధ్యాయులు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పున్నేలు లోని ప్రైవేటు పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి శిక్షణా కేంద్రం ఉపాధ్యాయుల అందరి కోరిక మేరకే ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ శిక్షణ తరగతులకు సంబంధిత నిరాధారమైన ఉద్దేశాలు ప్రచురించవద్దు అన్నారు. ఇందులో ఎలాంటి సందేహాలు లేవని పేర్కొన్నారు.

# బాల సదనం నుండి అమెరికకు దత్తత



**హనుమకొండ/మే 23(జర్నలిస్ట్ వార్త):** చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం

**ధర్మసాగర్/మే23( జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని కరుణాపురంలో శుక్రవారం భవన నిర్మాణాల కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ధరీపేల్లి చంద్రం పాల్గొని మాట్లాడుతూ కార్మికులంతా ఏకమై పోరాడాలని అన్నారు కార్మిక సమస్యలను ముఖ్య మంత్రి గారి దృష్టికి ఈ నెల 26 తారీఖు సోమవారం రోజున తీసుకువెళ్ళి సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తానని అన్నారు ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కార్మికుల కోసం ప్రమాద బీమా 600000/ రూ. పెన్షన్ సౌకర్యం 2000/రూ ఇస్తామని అన్నారు కానీ మా యొక్క సమస్యలు చాలా వున్నాయి వాటిని కూడా సంక్షేమ బోర్డు నుండీ ఈవ్వలని ముఖ్య ముఖ్యమంత్రిని కోరుకుంటున్నామని అసంఘటిత కార్మికులు అంతస్తుల కోద్ధి అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1% సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.



ఆ విధంగా ఏర్పడిన ఆ నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం ఒకవేళ కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం ఏర్పడిన, ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగింది. కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారులు ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేది. కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరిగింది. ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం. వారు నిజమైన కార్మికులు కాకపోవడం, దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తులకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరిగినాయి. నిజమైన కార్మికులకు లభించని సంక్షేమం పథకాలు అని ప్రభుత్వం వెంటనే కారకుల సంక్షేమ దిశగా పని చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిన్నారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ పరిశోధన , అభివృద్ధి సంస్థలను ఎపిలో ఏర్పాటు చేయండి

**ఢిల్లీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ**

**భారత రక్షణ, ఏరోస్పేస్ రంగంలో ఏపీని కీలక కేంద్రంగా మార్చే ప్రణాళికపై చర్చ**

**థీమాటిక్ డిఫెన్స్ హబ్‌లు, డీఆర్‌డీఓ అనుబంధ కేంద్రాలపై ప్రతిపాదన**

**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఏపీ కట్టుబడి ఉందని వెల్లడి**

**కేంద్ర మంత్రి సానుకూల స్పందన, పూర్తి మద్దతుపై చంద్రబాబు హర్షం**



**ఢిల్లీ మే23( జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో, ఆయన నేడు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో థీమాటిక్ డిఫెన్స్ హబ్‌ల ఏర్పాటు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) స్థాపన వంటి ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందు ఉంచినట్లు చంద్రబాబు వివరించారు. వీటితో పాటు, రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఎఫ్‌సిఐ తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా డికె అరుణ



**హైదరాబాద్, మే23( జర్నలిస్ట్ వార్త):** మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ సమర్థవంతంగా అమలు చేయడంలో డీకే అరుణ కీలక పాత్ర పోషిస్తారు. ఈ కమిటీ రైతులు, వినియోగదారుల హితాలను కాపాడటంతో పాటు తనీఖీలు నిర్వహిస్తూ, ఆహార ధాన్యాల నాణ్యత, నిల్వ సామర్థ్యం, రవాణా వంటి అంశాలపై సలహాలు ఇస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు. 'రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యం. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా'నని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే అరుణ స్వస్థలమైన గద్వాల పట్టణంలో ఈ నియామకం సందర్భంగా ఆమె అభిమానులు, బీజేపీ కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. డీకే అరుణ నాయకత్వంలో తెలంగాణలో ఆహార ధాన్యాల నిర్వహణ, సమర్థవంతంగా ఉంటుందని విశ్వసిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# వాళ్ల ఇష్టం, నాకు సంబంధం లేదు

## రోహిత్, విరాట్ రిటైర్మెంట్‌పై గంభీర్



స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండానే టీమ్‌ఇండియా వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో సీనియర్ల రిటైర్మెంట్‌పై టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తొలిసారి స్పందించాడు. మరి ఆయన ఏమన్నాడంటేరోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలను టెస్టు ఫార్మాట్‌లో భర్తీ చేయడం కష్టమైన పనే అని గంభీర్ పేర్కొన్నాడు. కానీ, యువతరం వస్తుందనే నమ్మకం తనకు ఉందని తెలిపాడు. 'జట్టులో ఇద్దరు సీనియర్లు లేకుండానే ఆడే పరిస్థితి ఏర్పడింది. అయితే కొత్త వాళ్లు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పేందుకు ఇది మంచి ఛాన్స్. రోహిత్, విరాట్ లేకుండా ఆడటం మాత్రం కాస్త కష్టమైన పనే' అని గంభీర్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌లో పేర్కొన్నాడు.టీమ్‌ఇండియా ఇటీవల స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోయినప్పటికీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిందని గుర్తు చేశాడు.' ఛాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరమయ్యాడు. అప్పుడు కూడా నేను ఇదే చెప్పాను. ఎవరైనా ఒకరు దూరమైతే, జాతీయ జట్టుకు ఆడడానకి మరొకరికి ఛాన్స్ లభిస్తుంది. ఆ అవకాశం కోసం ఎదురుచూసే ఇతర ప్లేయర్లు ఉంటారని నేను నమ్ముతా' అని గంభీర్ చెప్పాడు.కాగా, రోహిత్, విరాట్ రిటైర్మెంట్ ప్రకటన వాళ్ల వ్యక్తిగత నిర్ణయమని గంభీర్ అన్నాడు. ప్లేయర్లపై ఒత్తిడి తీసుకొచ్చే హక్కు సెలెక్షన్ కమిటీకి, మేనేజ్‌మెంట్‌కు లేదని గంభీర్ స్పష్టం చేశాడు.రోహిత్ రిటైరైన నేపథ్యంలో టీమ్‌ఇండియాకు కొత్త కెప్టెన్‌గా ఎవరు నియమితులవుతారోనని ఆసక్తి నెలకొంది. శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రిత్ బుమ్రా పేర్లు ప్రచారంలో ఉన్నాయి. కానీ, మేనేజ్‌మెంట్ ఇంకా ఎవరినీ ఫైనలైజ్ చేయలేదు. ఇక జూన్ 13న ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఒక వార్మప్ సహా ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు శనివారం జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది.

# మూడు టెస్ట్‌లకే బుమ్రా..



ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నేడు ప్రకటించనుంది. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడిన ఆటగాళ్లలో చాలా మంది ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికవ్వనున్నారు. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో భారత్-ఏ తరఫున ఇంగ్లండ్ పర్యటనకు వెళ్తున్న కుర్రాళ్లలో కూడా కొంతమందికి సీనియర్ టీమ్‌లో చోటు దక్కనుంది.భారత పేస్ విభాగాన్ని జస్ప్రీత్ బుమ్రా నడిపించనున్నాడు. అయితే టీమ్ సెలెక్షన్‌కు ముందు బుమ్రా.. బీసీసీఐకి బ్యాడ్ న్యూస్ చెప్పినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో తాను ఐదు టెస్ట్‌లు ఆడలేనని బుమ్రా బీసీసీఐకి సమాచారం ఇచ్చాడని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మూడు టెస్ట్‌ల కంటే ఎక్కువ ఆడలేనని, అందుకు తన శరీరం సహకరించదని బుమ్రా.. సెలెక్టర్లకు స్పష్టం చేసినట్లు తెలిపింది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడి వెన్ను గాయానికి గురయ్యాడు. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గాయపడిన అతను సుదీర్ఘ కాలం జట్టుకు దూరమయ్యాడు. మళ్లీ ఐపీఎల్ 2025తోనే రీఎంట్రీ ఇచ్చాడు.వెన్ను నొప్పి నేపథ్యంలోనే జస్ప్రీత్ బుమ్రాను టీమిండియా లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించినట్లు వార్తలు వచ్చాయి. ఇప్పటికే బుమ్రా పలుసార్లు వెన్ను గాయానికి గురయ్యాడు. బుమ్రా గత మూడేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మకు డిప్యూటిగా వ్యవహరించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హిట్ మ్యాన్ గైర్హాజరీలో జట్టును నడిపించి అద్భుత విజయాన్ని కూడా అందించాడు. బౌలింగ్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చాడు.టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఇప్పటికే పలు నివేదికలు వెలువడ్డాయి. అయితే శుభ్‌మన్ గిల్ ఇప్పటికే టెస్ట్ ఫార్మాట్‌లో లీడర్‌షిప్ గ్రూప్‌లో లేడు. కానీ టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం జింబాబ్వే పర్యటనలో తొలిసారి టీ20 ఫార్మాట్‌లో టీమిండియాను నడిపించాడు. శ్రీలంక పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించాడు. టెస్ట్‌ల్లో గిల్ కెప్టెన్‌గా ఎంపికైతే రిషభ్ పంత్‌కు వైస్ కెప్టెన్సీ దక్కే అవకాశాలు ఉన్నాయి. 2018 నుంచి రిషభ్ పంత్ టెస్ట్‌ల్లో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.

## మరో రికార్డు ముంగిట

# సూర్య కుమార్ యాదవ్



ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్య కుమార్ యాదవ్ ఐపీఎల్ 2025లో అద్భుతంగా రాణిస్తున్నాడు. మే 21న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. సూర్యకుమార్ యాదవ్ అర్ధ సెంచరీ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున అత్యధిక పరుగులు చేసిన సూర్యకుమార్ యాదవ్.. ఈ సీజన్‌లో సచిన్ టెండూల్కర్ 15 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్ కేవలం 36 పరుగుల దూరంలో ఉన్నాడు.ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ తరఫున ఒక సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇప్పటివరకు క్రికెట్ దేవుడిగా పరిగణించబడే సచిన్ టెండూల్కర్ పేరు మీద నమోదైంది. 2010 ఐపీఎల్ ఎడిషన్‌లో సచిన్ టెండూల్కర్ మొత్తం 618 పరుగులు చేశాడు. ఆ సమయంలో సచిన్ అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించి ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ 47.53 సగటుతో, 132.61 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ రికార్డు చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇప్పటివరకు ఏ బ్యాటర్ కూడా దానిని బ్రేక్ చేయలేకపోయారు.అయితే 2023 సంవత్సరంలో సూర్యకుమార్ యాదవ్ ఈ రికార్డుకు చాలా దగ్గరగా వచ్చాడు. ఈ సీజన్లో సూర్యకుమార్ యాదవ్ 16 మ్యాచ్‌ల్లో 605 పరుగులు చేశాడు. కానీ 618 పరుగులను చేరుకోలేకపోయాడు.ఈ సీజన్ గురించి చెప్పాలంటే సూర్యకుమార్ యాదవ్ ఈ సారి కూడా గొప్ప ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు సూర్యకుమార్ యాదవ్ 13 మ్యాచ్‌ల్లో 583 పరుగులు చేశాడు. అందులో సూర్యకుమార్ యాదవ్ సగటు 72.87, 170 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు.సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేయడానికి సూర్యకు ఇప్పుడు ఇంకా 36 పరుగులు మాత్రమే చేయాలి. లీగ్ దశలో వారికి ఒక మ్యాచ్ మిగిలి ఉంది. అందులో సూర్యకుమార్ యాదవ్ 600 మార్కును దాటగలడు. దీని తర్వాత ప్లేఆఫ్ మ్యాచ్‌లలో కూడా ఈ రికార్డును తన పేరిట నమోదు చేసుకునే సువర్ణావకాశం కూడా సూర్యకు లభిస్తుంది. ఈ క్రమంలో సచిన్ రికార్డును బ్రేక్ చేయగలడా అనేది ఆసక్తికరంగా మారింది.

# టెస్టులకు మాథ్యూస్ వీడ్కోలు

## బంగ్లాతో తొలి టెస్టే ఆఖరిది



కొలంబో: శ్రీలంక వెటరన్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ టెస్టులకు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాడు. బంగ్లాదేశ్‌తో గాలె వేదికగా వచ్చే నెల 17 నుంచి జరిగే తొలి టెస్టే తన కెరీర్‌లో ఆఖరిదని తేల్చాడు. ఇక పరిమిత ఓవర్లలో జట్టు కోరుకుంటే అందుబాటులో ఉంటానని ప్రకటించాడు. 2009లో గాలె మైదానంలోనే 37 ఏళ్ల మాథ్యూస్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. 17 ఏళ్లుగా శ్రీలంకకు ఆడడాన్ని గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. మాథ్యూస్ 118 టెస్టుల్లో 16 శతకాలు, 8,167 పరుగులతో పాటు 33 వికెట్లు తీశాడు. 34 టెస్టుల్లో కెప్టెన్‌గా వ్యవహరించాడు. సంగక్కర, జయవర్ధనె తర్వాత ఈ ఫార్మాట్‌లో ఎక్కువ పరుగులు సాధించిన లంక బ్యాటర్‌గా మాథ్యూస్ కొనసాగుతున్నాడు.

# ఇషాన్ షో



### చెలరేగిన సన్‌రైజర్స్ బౌలర్లు
### బెంగళూరుకు ఝలక్
### పోరాడిన సాల్ట్, విరాట్
### 48 బంతుల్లో 94 నాటౌట్

టాప్-2 స్థానాల కోసం పోటీ పడుతున్న గుజరాత్, బెంగళూరు జట్లకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించిన టీమ్స్ ఝలక్ ఇస్తున్నాయి. గిల్ సేన లఖ్‌నవూ చేతిలో ఓడినట్టుగానే.. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ స్థాయికి తగ్గ ఆటతీరుతో అదరగొట్టింది. ఇషాన్ కిషన్ (48 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సర్లతో 94 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. భారీ ఛేదనను దీటుగా ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు చివర్లో బౌలర్లు చెక్ పెట్టారు. దీంతో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో రైజర్స్ 42 రన్స్ తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ గెలిస్తే టాప్‌లోకి వెళ్లేది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 231 పరుగులు చేసింది. అభిషేక్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 34) రాణించారు. షెఫర్డ్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో బెంగళూరు 19.4 ఓవర్లలో పరుగులు చేసింది. సాల్ట్ (32 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 62), విరాట్ (25 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 43) మాత్రమే ఆకట్టుకున్నారు. కమిన్స్‌కు మూడు, ఎషాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఇషాన్ నిలిచాడు.

16 పరుగులు..7 వికెట్లు: భారీ ఛేదనను ఆర్‌సీబీ ఆత్మవిశ్వాసంతో మొదలెట్టి పేలవంగా ముగించింది. ఓపెనర్లు విరాట్, సాల్ట్.. రైజర్స్ బౌలర్లను ఆరంభం నుంచే దీటుగా ఎదుర్కొన్నారు. ఈ జోడీ చక్కటి వేదికను ఏర్పరిచినా ఆఖరి ఐదు ఓవర్లలో 16 పరుగులకే 7 వికెట్లను కోల్పోయిన జట్టు మ్యాచ్‌ను కూడా చేజార్చుకుంది. విరాట్ వరుస బౌండరీలతో ముందు జోరు చూపాడు. ఆరో ఓవర్‌లో విరాట్ 6 సాల్ట్ 4,6తో 17 రన్స్ రాగా పవర్‌ప్లేను 72 రన్స్‌తో ముగించింది. అయితే చక్కగా కుదురుకున్న విరాట్‌ను హర్ష్ దూబే అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 80 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కానీ ఆ తర్వాత సాల్ట్ ఎడాపెడా షాట్లతో విజృంభించాడు. దీంతో 27 బంతుల్లోనే అతడి ఫిఫ్టీ పూర్తయ్యింది. ఈ దశలో వరుస ఓవర్లలో మయాంక్ (11), సాల్ట్ వికెట్లను కోల్పోవడం దెబ్బతీసింది. జితేశ్-పటీదార్ (18) కాసేపు నిలదొక్కుకుని నాలుగో వికెట్‌కు 44 పరుగులు జోడించారు. ఇక డెత్ ఓవర్లలో రైజర్స్ బౌలర్లు అదరగొట్టారు. 16వ ఓవర్‌లో పటీదార్ రనౌట్‌తో పాటు షెఫర్డ్ డకౌట్ కాగా తర్వాతి ఓవర్‌లోనే జితేశ్‌ను కోల్పోవడంతో ఆర్‌సీబీకి ఆశల్లేకుండా పోయాయి.



ఇషాన్ దూకుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ ఓ పక్క వికెట్లు కోల్పోయినా.. పరుగుల వేట మాత్రం ఆపలేదు. ఇషాన్ కిషన్ కీలక ఇన్నింగ్స్‌తో మెరవగా.. నితీశ్ (6) మినహా కీజులోకి వచ్చిన ప్రతీ బ్యాటర్ అతడికి తమ వంతుగా సహకరించారు. దీంతో ఆరంభం నుంచే స్కోరు బోర్డు 11 పరుగుల రన్‌రేట్‌తో దూసుకెళ్లింది. మధ్యలో కాస్త నెమ్మదించినా, చివరి మూడు ఓవర్లలో 43 రన్స్‌తో భారీ స్కోరందుకుంది. ఓపెనర్లు అభిషేక్, హెడ్ (17)ల ధాటికి 3.3 ఓవర్లలోనే 50 పరుగులు సాధించింది. పవర్‌ప్లేలోనే ఈ జోడీ వెనుదిరిగినా అప్పటికే 71/2 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. ఆ తర్వాత ఇషాన్ బాధ్యత తీసుకుని క్లాసెన్ (24)తో మూడో వికెట్‌కు 48 పరుగులు జోడించాడు. తొమ్మిదో ఓవర్‌లో ఇషాన్ రెండు ఫోర్లు, క్లాసెన్ ఓ ఫోర్‌తో స్కోరు వందకి చేరింది. అయితే అదే ఓవర్‌లో క్లాసెన్‌ను స్పిన్నర్ సుయాష్ అవుట్ చేశాడు. అనికేత్ (26) 11వ ఓవర్‌లో 6,4,6తో 19 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనూ అతడు సిక్సర్ బాదినా క్రునాల్‌కు చిక్కాడు. అటు పది ఇన్నింగ్స్ తర్వాత ఇషాన్ 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. నితీశ్ నిరాశపర్చినా అభినవ్ (12), కమిన్స్ (13)తో కలిసి ఇషాన్ చివర్లో జోరు చూపాడు. ఇక ఆఖరి ఓవర్‌లో 6,4 బాదిన ఇషాన్ తన సెంచరీకి ఆరు పరుగుల దూరంలో నిలవాల్సి వచ్చింది. ఏడో వికెట్‌కు ఇషాన్-కమిన్స్ అజేయంగా 43 పరుగులు జోడించారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
శనివారం 24 మే 2025

# కార్తిక్ రాజు హీరోగా 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'



రీసెంట్ సెన్సేషన్ 'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (%KNR%), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు.

'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు.

# 'స్పిరిట్' నుంచి దీపికా పదుకునే ఔట్... రుక్మిణి ఇన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, 'అర్జున్ రెడ్డి' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో కథానాయికగా తొలుత బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకునేను ఎంపిక చేశారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆమె స్థానంలో కన్నడ నటి రుక్మిణి వసంత్‌ను తీసుకునే అవకాశాలపై చిత్ర బృందం చర్చిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.'కల్కి 2898 ఏడీ' సినిమా ద్వారా ప్రభాస్‌తో కలిసి నటించిన దీపిక, 'స్పిరిట్'లో కూడా ఆయన సరసన కనిపించనుందని అభిమానులు ఎంతగానో ఆశించారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి దీపిక కొన్ని షరతులు విధించినట్లు, అవి నిర్మాతలకు ఆమోదయోగ్యంగా లేకపోవడంతోనే ఆమె ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. రోజుకు 8 గంటల పనివేళలు, రూ. 20 కోట్ల భారీ పారితోషికం, సినిమా లాభాల్లో వాటా వంటి డిమాండ్లతో పాటు, తెలుగులో డైలాగులు చెప్పేందుకు ఆమె నిరాకరించారన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఈ షరతులపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఇవి సమంజసమేనని అంటుంటే, మరికొందరు మరీ ఎక్కువని వ్యాఖ్యానిస్తున్నారు. కాగా, ఇటీవల దీపిక తల్లి కావడంతో, కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి, మాతృత్వానికి సమయం కేటాయించాలనే ఆలోచన కూడా ఈ నిర్ణయానికి ఒక కారణంగా చెబుతున్నారు.ప్రస్తుతం దీపిక స్థానంలో 'స్పిరిట్' చిత్ర బృందం కన్నడ నటి రుక్మిణి వసంత్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. రుక్మిణి వసంత్ 2019లో 'బిర్బల్ ట్రిలాజీ' అనే కన్నడ సినిమాతో నటిగా పరిచయమయ్యారు. 2023లో విడుదలైన 'సప్త సాగరదాచే ఎల్లో' (సైడ్ ఏ %డ% సైడ్ బీ) చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు, ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు కూడా లభించింది. తెలుగులో కూడా నిఖిల్ సిద్ధార్థ హీరోగా నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' అనే సినిమాతో రుక్మిణి ప్రేక్షకులకు పరిచయమైనప్పటికీ, ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. 'స్పిరిట్' వంటి భారీ చిత్రంలో అవకాశం వస్తే, రుక్మిణి కెరీర్‌కు ఇది పెద్ద బూస్ట్ అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# బీస్ట్ మోడ్ లో శివాత్మిక



హీరోయిన్ అంటే ఎవరైనా సరే తప్పనిసరిగా ఫిట్‌నెస్ మెయిన్‌టెయిన్ చేయాల్సిందే. ప్రస్తుతం సినిమాల్లేవు కదా అని ఇష్టమొచ్చినట్టు తిని కూర్చోడానికి లేదు. అందుకే హీరోయిన్లు ప్రతీరోజూ జిమ్ చేస్తూ తమ బాడీని ఫిట్ గా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. టాలీవుడ్ లో ఎంతోమంది ఫిట్‌నెస్ ఫ్రీక్స్ ఉండగా ఇప్పుడు ఆ లిస్ట్ లోకి యాంగ్రీ హీరో రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా చేరింది. ఆనంద్ దేవరకొండతో కలిసి దొరసాని సినిమాతో వెండితెర అరంగేట్రం చేసిన శివాత్మిక రాజశేఖర్ చివరిగా రంగ మార్తాండలో కనిపించింది. ఆ సినిమా తర్వాత శివాత్మిక మరో సినిమాను అనౌన్స్ చేసింది లేదు. అయితే శివాత్మిక సిల్వర్ స్క్రీన్ కు దూరంగా ఉన్నప్పటికీ సినీ ఇండస్ట్రీకి మాత్రం దూరం కాలేదు. తాజాగా శివాత్మిక షేర్ చేసిన జిమ్ వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.బ్లాక్ షార్ట్, బ్లాక్ కలర్ ఫుల్ స్లీవ్స్ టీ షర్ట్ వేసుకుని శివాత్మిక జిమ్ వీడియోను పోస్ట్ చేస్తూ దానికి ప్రెట్టీ లిటిల్ జిమ్ మర్డర్ అనే క్యాప్షన్ ను రాసుకొచ్చింది. ఈ వీడియోలో శివాత్మిక బీస్ట్ మోడ్ లో బరువులతో స్క్వాట్స్ చేయడం పెద్ద విషయమేమీ కాదన్నట్టు చేసి అందరినీ ఆకర్షించింది. వీడియోలో శివాత్మిక ఎనర్జీ, తన ఫోకస్ అందరినీ తన వైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. దాంతో పాటూ లెగ్ మెషీన్ తో మరో క్లిప్ ను కూడా శివాత్మిక దానికి జోడించి జిమ్ లో తను పడే కష్టాన్ని అందరికీ తెలిసేలా చేసింది. అయితే శివాత్మిక జిమ్ వీడియో మనం రెగ్యులర్ గా చూసే బాలీవుడ్ భామల జిమ్ వీడియోలా లేదు. ఈ వీడియోలో శివాత్మిక ఎలాంటి మేకప్, గ్లామరస్ లుక్ లో కాకుండా పూర్తిగా చెమటలతో కనిపిస్తూ తన పోస్ట్ ను మరింత స్పెషల్ గా మార్చింది.

# డైరెక్టర్ బాబీకి చిరు కానుక

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.



# మెగా హీరోలు టార్గెట్ గా సుజిత్ యూనివర్స్!



కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తీసుకొచ్చిన సినిమాటిక్ యూనివర్స్ ఎల్ సీయూ స్ఫూర్తితో మరింత మంది యూనివర్స్ లో క్రియేట్ చేస్తున్నారు. టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కూడా పీసీయూ అంటూ తన యూనివర్స్ ని క్రియేట్ చేసుకున్నాడు. అలాగే నాగవంశీ నిర్మాత అయినా క్రియేటివ్ విభాగంలో ఆయన ఇన్వాల్వ్ అవుతున్నాడు. ఈ క్రమంలోనే వచ్చిన ఐడియానే 'మ్యాడ్' ఫ్రాంచైజీని , డీజే టిల్లు ఫ్రాంచైజీని ఓ యూనివర్స్ గా క్రియేట్ చేయాలన్నది.ఇదింకా ఆలోచన దశలో ఉంది. అందుకు ఆయన దర్శకులు ఒప్పుకుంటేనే సాధ్యమవుతుంది. రిషబ్ శెట్టి కూడా యూనివర్స్ క్రియేట్ చేయాలనే ఆలోచనలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ యంగ్ సంచలనం సుజిత్ కూడా యూనివర్స్ ఆలోచనలో ఉన్నట్లు లీకైంది. ప్రస్తుతం ఆయన పవన్ కళ్యాణ్ హీరోగా 'ఓజీ' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఓజీ 2' కూడా ఉంటుందని మొదటి నుంచి వినిపిస్తుంది.ఇది గ్యాంగ్ స్టర్ స్టోరీ కావడంతో 'ఓజీ' పేరిట యూనివర్స్ ని క్రియేట్ చేసి అందులో మెగా హీరోలందర్నీ భాగం చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు లీకులందుతున్నాయి. 'ఓజీ 2' ఉన్నా? అందులో ఎలాగూ పవన్ కళ్యాణ్ నటించడు. కాబట్టి 'ఓజీ 2'ని మరో మెగా హీరోతో చేయాలన్నది ప్లాన్ అట. ఈ నేపథ్యంలో పార్ట్ లో కి మెగాస్టార్ చిరంజీవి ఎంటర్ అయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.చిరు కాకపోతే రామ్ చరణ్ రంగంలోకి దిగొచ్చు. అదే కాంపౌండ్ లో వరుణ్ తేజ్, సాయితేజ్, వైష్ణవ్ తేజ్ కూడా ఉన్నారు. కాబట్టి గ్యాంగ్ స్టర్ కాన్సెప్ట్ పేరిట యూనివర్స్ క్రియేట్ చేసి వరుసగా మెగా హీరోలతో సినిమాలు చేస్తే? ఎలా ఉంటుంది? అన్న కొత్త ఐడియాతో సుజిత్ ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తేలాలి

# ఈ స్టార్‌డమ్ ఎంతో ఇబ్బందిగా ఉంది



మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ థగ్ లైఫ్. జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ను బాగా వేగవంతం చేసింది. అందులో భాగంగానే చిత్ర యూనిట్ తెలుగు మీడియా ముందుకొచ్చింది. ఈ ఈవెంట్ లో కమల్ హాసన్ తో పాటూ శింబు, మణిరత్నం, త్రిష, అభిరామి, అశోక్ శెల్వన్, నాజర్, తనికెళ్ల భరణి పాల్గొన్నారు. తెలుగు ఆడియన్స్ తనకెంతో స్పెషల్ అని, తన మొదటి సినిమా మన్మథకు తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ ను ఇప్పటికీ మర్చిపోలేనని, ఇప్పట్నుంచి గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తానని, ఓజి నుంచి త్వరలోనే సాంగ్ రాబోతుందని, ఆ సాంగ్ ను తమన్ చాలా గొప్పగా కంపోజ్ చేశాడని, పవన్ కళ్యాణ్ కోసం సాంగ్ పాడటం ఎంతో ఆనందంగా ఉందని శింబు ఈ సందర్భంగా తెలిపాడు. ఈ సందర్భంగా కమల్ తో తన ప్రయాణాన్ని మణిరత్నం గుర్తు చేసుకున్నారు. నాయకన్ తో మొదలైన తమ జర్నీ థగ్ లైఫ్ వరకు కొనసాగుతూనే వస్తుందని చెప్పారు. తాను మొదటిసారి కమల్ తో వర్క్ చేసింది నాయకన్‌లో అని, మౌనరాగం సినిమా పూర్తయ్యాక తాను ఇంట్లో ఉన్నప్పుడు నిర్మాత ముక్త శ్రీనివాసన్ తనను కలిసినప్పుడు ఓ వీడియో క్యాసెట్ ఇచ్చి ఇందులో ఓ హిందీ సినిమా ఉందని, ఈ సినిమాను మీరు చూడాలని కమల్ చెప్పమన్నాడని ఇచ్చాడని తెలిపారు. నేను హిందీ సినిమాకు సరిపోకవచ్చని నిర్మాతతో చెప్పానని, ఆ తర్వాత కలిసినప్పుడు కూడా తాను శ్రీనివాసన్ తో అదే మాట చెప్పడంతో ఈ విషయాన్ని మీరే డైరెక్ట్ గా కమల్ తో చెప్పండని అన్నాడని తెలిపారు. ఆ తర్వాత కమల్ ను కలిసినప్పుడు అతను అసలు సమస్యేంటో అడిగాడని, అప్పుడు నా దగ్గర వేరే ఆలోచనలున్నాయని చెప్పానని, అలా నాయకన్ సినిమా మొదలైందని, థగ్ లైఫ్ విషయంలో కూడా అదే జరిగిందని, ఒక రోజు కమల్ ఫోన్ చేసి మనం కలిసి మూవీ చేద్దామన్నాడని ఆయన చెప్పారు. ఇన్నేళ్లుగా మణిరత్నం గారిని చూస్తున్నా. నాయకన్ టైమ్ లో ఆ మణిని కలవడం సంతోషంగానే ఉంది, ఇప్పుడు ఈ మణిని కలవడం కూడా సంతోషంగా ఉందని కమల్ అన్నారు. శింబును సినిమా బిడ్డగా చెప్పిన కమల్, అభిరామి తిరిగి సినిమాల్లోకి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.